


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 5 మే 2025 పేజీలు 8


## ప్రశాంతంగా ముగిసిన 'నీట్-యూజీ-2025' పరీక్ష

- 13 పరీక్ష కేంద్రాల్లో నీట్ పరీక్ష నిర్వహణ
- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్,
- నీట్ పరీక్షకు 4338 మంది హాజరు





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఆదివారం 13 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన నీట్(యుజి) 2025 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కేంద్రం యెనుగొండ లోని పి.ఎం.శ్రీ కేంద్రీయ విద్యాలయ,ఎన్.టి.అర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,మహత్మా జ్యోతి బా పూలే బి.సి.గురుకుల పాఠశాల, హన్వాడ, డా.బి.అర్.అర్.డిగ్రీ కళాశాల,జడ్చర్ల, ఎం.వి.ఎస్.డిగ్రీ కళాశాల,ప్రభుత్వ మోడల్ బేసిక్ స్కూల్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నీట్ పరీక్ష నిర్వహణ విధానం,విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు.పరీక్ష నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు నమోదు కాలేదని తెలిపారు. జిల్లాలో మొత్తం 4454 మంది అభ్యర్థులకు గాను 4338 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు, 116 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో 13 పరీక్ష కేంద్రాలలో నీట్ పరీక్ష శాంతియుత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించబడిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సురేందర్ అధికారులు,తదితరులు, పాల్గొన్నారు.

## వేసవిలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వేసవిలో భానుడి ప్రతాపం రోజు రోజుకి తీవ్రరూపం దాల్చి ప్రజలను అనారోగ్యానికి గురయ్యేలా చేస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. వేసవికాలం ఎక్కువగా ఇబ్బంది పెట్టే సమస్య వడదెబ్బ. అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోత కారణంగా బయట పనికి వెళ్లే వాళ్లే కాకుండ ఇంట్లో ఉండే వృద్ధులు, పిల్లలు సైతం వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంటుందని సూచించారు. ఈ సందర్భంగా కొన్ని జాగ్రత్తలు పాటించి వడదెబ్బ తగలకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఉదయం నుండి 12 గంటల లోపే బయటి పనులు పూర్తి చేసుకోవాలని, అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్న వేళల్లో బయటకు వెళ్లకపోవడం మంచిదని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెళ్లవలసివస్తే నెత్తికి టోపి లేదా గొడుగు వెంట తీసుకువెళ్లాలి. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవడం ముఖ్యం. వడదెబ్బకు గురైనప్పుడు సరైన చర్యలు తీసుకోకపోతే ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంటుంది. వేసవిలో వడదెబ్బ తగలకుండా ఉండాలంటే ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. ముఖ్యంగా చల్లటి నీరు, ఓఆర్ఎస్ ద్రావణం, పండ్ల రసాలు తీసుకోవడం, తేలికైన దుస్తులు ధరించడం చాలా ముఖ్యం. వడదెబ్బ లక్షణాలు (తలనొప్పి, వాంతులు, మైకము, అధిక జ్వరం, తల తిరగడం, స్పృహ కోల్పోవడం) కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. పిల్లలు వృద్ధులు ఎండలో ఎక్కువసేపు ఉండకూడదు. వీలైనంతవరకు ఇంట్లోనే ఉండటం మంచిదని సూచించారు.

# జిల్లాలో నేటి నుంచి విద్యార్థులకు వేసవి శిబిరాలు



- జిల్లా వ్యాప్తంగా 29 పాఠశాలలు ఎంపిక, ఒక్కో పాఠశాలలో 100 మంది విద్యార్థులకు అవకాశం
- ఒక్కో పాఠశాలకు 50 వేలు కేటాయింపు






**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 5 నుంచి 19 వరకు విద్యార్థులకు వేసవి శిబిరాలు నిర్వహించనున్నారని,ఇందుకోసం జిల్లాలో 29 పాఠశాలలను ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్, ఇండోర్ గేమ్స్, చిత్రలేఖనం, పెయింటింగ్స్, యోగా, కంప్యూటర్ విద్య, ఆర్ట్ అండ్ క్రాఫ్, కమ్యూనికేషన్ స్కిల్స్, యోగా, చేతిరాత తదితర అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు వేసవి శిబిరాల కోసం జిల్లాలో 29 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసిన, ఒక్కో శిబిరంలో 100 మంది విద్యార్థుల చొప్పున, 2900 మంది విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజు ఉదయం 8 నుంచి 11 గంటలవరకు శిబిరాలు కొనసాగుతాయి. విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను నిర్వాహకులే సమకూర్చుతారని అన్నారు. ఒక్కో శిబిరానికి నలుగురు వలంటీర్లు.. ఒక్కో వేసవి శిబిరంలో నలుగురు వలంటీర్లనుని యమించనున్నారని హెచ్ఎం, సీనియర్ టీచర్ పర్యవేక్షణలో ఈశిబిరం కొనసాగనుందని డీఈఓ, మండల విద్యాశాఖాధికారులు కూడా శిబిరాన్ని పర్యవేక్షిస్తారు. ఒక్కో వలంటీర్కు మూడు.3వేలు చొప్పున చెల్లిస్తున్నట్లు తెలిపారు. **విద్యార్థులకు స్నాక్స్ :** వేసవి శిబిరాలకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ సమగ్రశిక్ష నిధుల నుంచి రూ.14 లక్షల 50వేల నిధులు కేటాయించిందని ఒక్కో శిబిరానికి రూ.50 వేల చొప్పున నిధులు ఇవ్వనున్నారని అన్నారు. ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.15 చొప్పున కేటాయించి స్నాక్స్ అందించనున్నారని ఉడకపెట్టిన పల్లీలు, పండ్లు అందజేస్తారు. కుక్కు కూడా నియమించుకొని వీటిని అందించాల్సి ఉంటుంది. కుక్కు కూడా రెమ్యునరేషన్ చెల్లిస్తారు. డ్రాయింగ్కు కావాల్సిన చార్టులు, ఇండోర్ గేమ్స్కు సంబంధించిన ఉపకరణాలకు ఒక్కో విద్యార్థికి రూ.100 చొప్పున కేటాయించి ప్రధానోపాధ్యాయులు ఖర్చు చేస్తారని అన్నారు. **ఈ పాఠశాలల్లో వేసవి శిబిరాలు :** అచ్చంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీహెచ్ఎస్ అచ్చంపేట బాలుర ఉన్నత పాఠశాల, జడ్.పి.హెచ్.ఎస్ అమ్రాబాద్ బాలుర, జడ్.పి.హెచ్.ఎస్ బల్మూర్, జడ్పీహెచ్ఎస్ చారగొండ, జడ్పీహెచ్ఎస్ జూపల్లి, జడ్.పి.హెచ్.ఎస్ మాచర్ల, జడ్పీహెచ్ఎస్ తాండ్ర, జడ్.పి.హెచ్.ఎస్ కోడేరు, జడ్పీహెచ్ఎస్ రాజాపూర్, జడ్పీహెచ్ఎస్ జిఎం కొల్లాపూర్, జడ్పీహెచ్ఎస్ బాలికల కొల్లాపూర్, జడ్పీహెచ్ఎస్ లింగాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్, జడ్పీహెచ్ఎస్ బాలుర నాగర్ కర్నూల్, జడ్.పి.హెచ్.ఎస్ పదరా, జడ్.పి.హెచ్.ఎస్ నంది వడ్డేమాన్, జడ్.పి.హెచ్.ఎస్ దేవల్ తిరుమలాపూర్, జడ్పీహెచ్ఎస్ సాతాపూర్, జడ్పీహెచ్ఎస్ బాలుర పెంట్లవెల్లి, జడ్.పి.హెచ్.ఎస్ తాడూర్, జడ్పీహెచ్ఎస్ తెలకపల్లి, జడ్పీహెచ్ఎస్ తిమ్మాజీపేట తెలుగు మీడియం, జడ్.పి.హెచ్.ఎస్ ఉప్పునుంతల, జడ్.పి.హెచ్.ఎస్ ఘుజురా, జడ్పీహెచ్ఎస్ పోల్కంపల్లి, జడ్పీహెచ్ఎస్ పెద్దాపూర్, జడ్పీహెచ్ఎస్ వెల్దండ ఎంపిక చేసిన 29 పాఠశాలల్లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు.

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
సోమవారం
5 మే 2025

## అడ్డాకుల ఉమ్మడి మండల మాజీ జడ్పీటీసీ మృతి



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల ఉమ్మడి మండల మాజీ జడ్పీటీసీ విద్యావతమ్మ ఆదివారం చనిపోయారు. విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మూసాపేట మండల కేంద్రంలో ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఉమ్మడి అడ్డాకుల మండల అభివృద్ధికి విద్యావతమ్మ ఎంతో కృషి చేశారని నాయకులు కొనియాడారు. విద్యావతమ మృతదేహానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు విడివిడిగా నివాళి అర్పించారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన మండల మైనార్టీ సిల్ అధ్యక్షుడు జాంగిర్ ఘోరీ ఆదివారం నిర్వహించిన నూతన గృహప్రవేశము (ఇంక్లియాం )కార్యక్రమంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, అడ్డాకుల మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాంగిర్ ఘోరీకి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జితేందర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల మాజీ రైతుబంధు అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖాజా ఘోరీ, చక్రపాణి రెడ్డి, భీమ్ రెడ్డి, బొడ్డు రమేష్, నరేందర్ రెడ్డి, అంజనేయులు, రఫీ, రాజు నాయక్, మన్నెంకొండ, ఎలుసారి బాలరాజు, డి శ్రీనివాస్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, మహేష్ యాదవ్, కాటం శ్రీనివాస్ గౌడ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డోలాహరణ మహెూత్సవంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ



**అడ్డాకుల,,మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని పెద్ద మునగాల చెడ్ లో ఆదివారం పెద్ద మునగాల్ చెడ్ మాజీ ఎంపీటీసీ చంద్రయ్య సాగర్ కుమారుడు రాజేష్ స్రవంతి దంపతుల ద్వితీయ కుమారుడు కార్తీక్ డోలాహరణ, నామకరణ మహెూత్సవ, పెద్ద కుమారుడు చరణ్ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అడ్డాకుల మాజీ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు సాగర్, పెద్దమండడి బీఆర్ఎస్ అధ్యక్షుడు వేణు, మాజీ ఎంపీటీసీ గణేష్, నరేందర్ రెడ్డి, భీమ్ రెడ్డి, రమేష్ ఎరుసలి బాల్ రాజ్, డి శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భగీరథ మహర్షి జయంతి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పద్మావతి కాలనీ లో నిర్వహించిన వేడుక లలో మహర్షి భగీరథ విగ్రహానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ, సమాజ హితం కోసం ఆనాడు భగీరథుడు అవిశ్రాంతంగా కృషి చేసి నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయుడయ్యారని కొనియాడారు. ఏదైనా కష్టమైన కార్యం సాధించాలంటే మహర్షి భగీరథుడి కృషిని ప్రస్తావిస్తూ, ఆ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిందిగా పెద్దలు సూచిస్తారని గుర్తు చేశారు. మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి. సి. అభివృద్ధి శాఖ అధికారిణి ఇందిర, నగర పాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లాలో నేటి నుంచి విద్యార్థులకు వేసవి శిబిరాలు

(మొదటి పేజీ తరువాయి)

**విద్యార్థులు వినియోగించుకోవాలి :** వేసవి శిబిరాలను 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు వినియోగించుకోవాలని శిబిరాలను సజావుగా నిర్వహించేలా ప్రధానోపాధ్యాయులు, సీనియర్ టీచర్లు చర్యలు తీసుకోవాలని ఈ వేసవి శిక్షణా తరగతులను జిల్లాలో పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లాలో 29 ప్రభుత్వ పాఠశాలలో ఎంపిక చేసిన ఒక్క పాఠశాలల్లో 100 విద్యార్థులకు అవకాశం కల్పించామని ఒక్కో పాఠశాలకు 50 వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. ఆరు నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

**జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్ :** వేసవి శిఖరాలు స్పష్టమైన లక్ష్యాలను సాధించాలి. ఈ వేసవి శిబిరం ద్వారా పిల్లలు ఏమి నేర్చుకోవాలి, ఏమి చేయగలరు, మరియు శిబిరం ముగిసే సమయానికి వారిలో ఎలాంటి మార్పులు రావాలి అనేవి స్పష్టంగా ఉండాలని ఆసక్తికరమైన కార్యకలాపాలు,పిల్లల వయస్సు, ఆసక్తులకు అనుగుణంగా విభిన్న కార్యకలాపాలను నిర్వహించాలని శిబిరం జరిగే స్థలం సురక్షితంగా ఉండాలి మరియు పిల్లలకు ఏ ప్రమాదం లేకుండా చూసుకోవాలి. తల్లిదండ్రులతో సమన్వయం శిబిరం గురించి తల్లిదండ్రులకు పూర్తి సమాచారం అందించాలి మరియు వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని అన్నారు. సిబ్బంది పిల్లలతో ఎలా వ్యవహరించాలో, వారికి ఎలా సహాయం చేయాలనే దానిపై శిక్షణ ఇవ్వాలని శిబిరం గురించి పిల్లలకు మరియు తల్లిదండ్రులకు తెలియజేయడం ద్వారా వారిని ఆకర్షించాలని అన్నారు. నాగర్ కర్నూల్ డిఇఓ ఏ రమేష్ కుమార్

# ఆదర్శ ప్రాయుడు భగీరథ మహర్షి - కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సమాజ హితం కోసం కృషిచేసిన భగీరథుడు ఆదర్శ ప్రాయుడని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఆదివారం శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై భగీరథ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ హితం కోసం ఆనాడు భగీరథుడు అవిశ్రాంతంగా కృషి చేసి నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయుడయ్యారని కొనియాడారు. ఏదైనా కష్టమైన కార్యం సాధించాలంటే మహర్షి భగీరథుడి కృషిని ప్రస్తావిస్తూ, ఆ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిందిగా పెద్దలు సూచిస్తారని గుర్తు చేశారు. మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం వారి జయంతి వేడుకలను అధికారికంగానిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి. సి. అభివృద్ధి శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డిపిఆర్ఓ ఎం.ఏ.రషీద్, సగర సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, సగర సంఘం నాయకులు మల్లికార్జున్, నర్వ చెన్నయ్య సాగర్, విజయ్ సాగర్, నిడుగుర్తి శంకర్, ధన్వాడ శంకరయ్య, నర్వ రామకృష్ణ, కడేచూర్ అంజి, మన్నె నారాయణ, ఆనంద్, బుసన్న, రాజబాబు, సురేందర్,బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నీట్-యూజీ-2025' పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది

- జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్
- 3 కేంద్రంలో నీట్ పరీక్ష నిర్వహణ
- పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్,ఎస్పి
- నీట్ పరీక్షకు 1,005 మంది హాజరు





**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల,ప్రభుత్వ బాలికల పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ బి.యం.సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నీట్ పరీక్ష నిర్వహణ విధానం,విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు.పరీక్ష నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు.పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు నమోదు కాలేదని తెలిపారు. జిల్లాలో మొత్తం 1,029 మందిలో 1,005 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు,24 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో 03 పరీక్ష కేంద్రాలలో నీట్ పరీక్ష శాంతియుత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించబడిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వెంకటేష్,ప్రిన్సిపాల్స్,సంబంధిత అధికారులు,తదితరులు, పాల్గొన్నారు.

# నేటి నుండి నిర్వహించే భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి...

- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో మే, 5 నుండి నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ( 9) గ్రామాల్లో రెండు రెవెన్యూ బృందాలు షెడ్యూల్ వారిగా గ్రామాలను సందర్శించి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు భూ సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తారు. అక్కడిక్కడే పరిష్కారం అయ్యే సమస్యలను అక్కడే పరిష్కరించి మిగిలిన సమస్యలను మే 13 నుండి 20 లోపు పరిష్కరిస్తారని తెలియజేశారు. గ్రామాల్లో ఉండే భూ సమస్యలు 1. నా పాసుబుక్ లో సర్వే నెంబర్ ఎక్కలేదు (1%ఖ%.కొత్త రికార్డులలో ఎక్కలేదు (మిస్సింగ్), 1%ఎ%. సర్వే నెంబర్ ఎక్కింది కానీ నా పేరు మీద రాలేదు, %×ఓ%. సర్వే నెంబర్ ఉంది పేరు ఉంది కానీ సంతకం కాలేదు (%ణూ% పెండింగ్)) 2. నా పాసుబుక్ లో ఉన్న సర్వే నెంబర్లలో సవరణ (2%ఖ%.విస్తీర్ణం, 2%ఎ%.భూమి వివరణ సంక్రమించిన విధానం/భూమి స్వభావం, 2%ఓ%.పట్టాదారు వివరాలు (పేరు, తండ్రి పేరు.కులం,లింగం %వ్మీ.) 3. నిషేధిత జాబితాలో ఉంది (తొలగించడానికి, చేర్చడానికి ) 4. పట్టా హక్కుల గురించి మరియు ఇతరములు (4%ఖ%. అసైన్మెంట్. 4%ష్ట%.ఓఆర్సీ రాలేదు.4%ఓ%.38-ఇ రాలేదు 4%ు%.వారసత్వము.4%వ%.భూసేకరణ సమస్యలు.41. ఇతరములు) గ్రామ ప్రజలకు భూ సమస్యలకు సంబంధించిన నమూనా దరఖాస్తులు ముందుగానే పంపిణీ చేస్తారని, దరఖాస్తులు సరిగ్గా పూరించి రెవెన్యూ సదస్సుకు వచ్చే అధికారులకు అందజేయాలని తెలియజేశారు.

## సమ్మర్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలి

**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల యందు 15 రోజులపాటు సమ్మర్ క్యాంప్ నిర్వహించబడుతుందని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపు నందు బేసిక్ మాథ్స్ , స్పోకెన్ ఇంగ్లీష్ , యోగ మరియు గేమ్స్ పైన అవగాహన శిబిరాలు ఉంటాయని, ఉప్పునుంతల మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ సమ్మర్ క్యాంప్ లో పాల్గొనవచ్చని తెలియజేశారు, కాబట్టి మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగినది.

## మహాత్మ జ్యోతిరావు పూలే సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కాలేజీ ధరూర్ లో అడ్మిషన్లు ఓపెన్

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కాలేజీ ధరూర్ లో అడ్మిషన్లు ఓపెన్ ఈ ఏడాది (2025-26 అకాడమీ ఇయర్) ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ లేకుండానే సీట్లు భర్తీ చేస్తున్నారు. వెబ్ సైట్ లో అప్లై చేసుకోండి.

వెబ్ సైట్ అడ్రస్ Mjptbcwreis.telangana.gov.in, tgrdccet.cgg.gov.in/TGRDCWEB%/లో అప్లై చేసుకోవాలి.

దరఖాస్తు చేసుకునేందుకు వచ్చేనెల 5చివరి తేదీ మహిళ స్టూడెంట్లు మాత్రమే అర్హులు మహిళా డిగ్రీ కాలేజీలో కోర్సులు బీఎస్సీ: ఎంపీసీ, ఎంపీసీఎస్, ఎమ్మెస్ సిస్, ఎమ్మెస్ డిఎస్, ఎం బి జెడ్ జి బి, ఏ: ఈ.పి.పి బి బి ఏ బీకాం: కంప్యూటర్స్ నోట్: బీసీ గురుకులాలలో ఇంటర్ చదువుతున్న స్టూడెంట్స్ ఆన్ లైన్ లో అప్లై చేసుకోవాల్సిన అవసరం లేదు ఇంటర్ కాలేజీ ప్రిన్సిపాల్ కు అప్లికేషన్ ఇస్తే సరిపోతుంది. ప్రిన్సిపల్ హుస్సేనప్ప జ్యోతిరావుపూలే సంక్షేమ గురుకుల డిగ్రీ మహిళా కాలేజ్ ధరూర్ మరిన్ని వివరాల కోసం 8317549426 , 7901291695 ,91335 01148 కు సంప్రదించగలరు.

## ఖనిజ సంపద ను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే ఆపరేషన్ కగార్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ




**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** దేశంలో అటవీ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే ఆపరేషన్ కగార్ ను నిర్వహిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు ఆదివారం సిపిఎం జిల్లా కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని పదేపదే చెబుతున్న బిజెపి ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా మావోయిస్టులను అంతం చేయడమే లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు కర్రెగుట్ట చుట్టూ భారత బలగాలను దింపి మావోయిస్టుల పేరుతో అమాయక ఆదివాసులను పొట్టన పెట్టుకుంటుందని ఆయన విమర్శించారు ఇప్పటికే 400 మంది పైగా ఆదివాసులను చంపివేశారని ఆయన తెలిపారు కేంద్ర ప్రభుత్వం కుల జన గణన చేపడుతామని చెప్పినప్పటికీ నిర్దిష్ట సమయం చెప్పకపోవడం అంతర్యం ఏమిటో చెప్పాలని అన్నారు చిత్తశుద్ధితో ఎప్పటి లోపు చేస్తారు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు వర్క్ బోర్డ్ ఆస్తులను పరిశ్రమ నేతలకు అప్పగించేందుకే సవరణలు తీసుకువచ్చిందని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి మహిళలకు ఉచిత బస్సు పథకం ఒకటే పూర్తిస్థాయిలో అమలు చేసిందని మిగతా వాటిని అమలు చేయడం లేదని ఆయన అన్నారు మే 7 తారీఖు నుండి రాష్ట్రంలో ప్రపంచ అందాల పోటీలు నిర్వహిస్తామని దాని ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని చెప్పడం సిగ్గుచేటని ఆయన అన్నారు అందాల పోటీ ద్వారా పాశ్చాత్య సంస్కృతి రాజ్యమేలుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ దేశనాయక్ గీత ఆంజనేయులు జిల్లా నాయకులు అశోక్ ఎం శ్రీనివాసులు ఈశ్వర్ నరసింహ శివ వర్మ మధు కాశన్న శివరాం సురేష్ కుర్మయ్య నాగరాజ్ గౌడ్ రవి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురువులను ఘనంగా సత్కరించిన పూర్వ విద్యార్థులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని దయానంద్ విద్యా మందిర్ పాఠశాలకు చెందిన 1999-2000 సంవత్సరం విద్యార్థుల మిలినియం బ్యాచ్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు తమకు విద్యానేర్పిన గురువులను పూలమాల శాలువలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాతు గురు తర బాధ్యత క్రమశిక్షణ తో ఉన్నత చదువులు చదివి వివిధ రంగాల్లో రాణించి గురువు లను గుర్తుంచుకొని సత్కరించడం గర్వకారణం అన్నారు.

# లేబర్ కోడ్లతో కార్మికులకు తీవ్ర అన్యాయం.

### - సార్వత్రిక సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు.
### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** లేబర్ కోడ్లతో కార్మికులకు తీవ్ర అన్యాయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన జాన్ వెస్లీ తొలిసారిగా కల్వకుర్తి పట్టణ మీదుగా నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో జరుగు సమావేశానికి వెళ్తున్న సందర్భంగా ఆదివారం పట్టణంలోని యుటిఎఫ్ భవనంలో పత్రికా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈనెల 20న నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన పేర్కొన్నారు, దేశంలో మతోన్మాదం, కులతత్వం ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి లక్షకు పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు, అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల కు ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తూ వస్తుందని కేంద్ర ప్రభుత్వం అదేవిధంగా కార్మిక వర్గానికి తీవ్రంగా నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చి 8 గంటలకు బదులు రోజు 12 గంటలు పని చేయాలని చెప్పడం సరైన కాదన్నారు, విద్య వైద్యం, వ్యాపార మయమైందని అన్నారు. విద్యా వైద్యం ఉచితంగా ఇవ్వాలంటే ఆర్థిక అసమానతలు అణచివేత లేని వ్యవస్థ ఒక సోషలిస్టు వ్యవస్థలోనే సాధ్యమవుతుందన్నారు, అనేక ఆంక్షలు ఎదుర్కొంటున్న సోషలిస్టు దేశం చిన్న దేశం క్యూబా పూర్తిగా వైద్యం ఉచితంగా అందిస్తుందని అన్నారు. ఉన్న చట్టాలు అమలు చేయడం దోపిడీ వర్గాల నాయకత్వంలో ఉన్న ప్రభుత్వాల వల్ల కాదన్నారు, కుల అసమానతలు, ఆర్థిక అసమానతలు, స్త్రీ పురుష అసమానతలు ఆధిపత్యం అంటరానితనానికి వ్యతిరేకంగా ఈ దేశంలో పోరాడే%శీ%దుకే ఎర్రజెండా పేదల పక్షాన నిలబడుతుందన్నారు, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా దేశంలోని అన్ని కార్మిక సంఘాలు ఈ నెల 20వ తేదీన చేపట్టే సార్వత్రిక సమ్మెకు సిపిఎం పార్టీ మద్దతిస్తుందని అన్నారు.సిపిఎం పార్టీ నాయకులు, యూటీఎఫ్ బాలోత్సవ కమిటీ, సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘం, కేవీపీఎస్, ప్రజానాట్యమండలి, బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ, వివిధ ప్రజాసంఘాల నాయకులు పూలమాల శాలువాలతో ఘనంగా జాన్ వెస్లీ ని ఘనంగా సన్మానించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఏపీ, మల్లయ్య, పరశురాములు బాలస్వామి, శివరాములు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, నాయకులు రాజు, యాదయ్య, దర్శన్ రెడ్డి, వెంకటయ్య, యుటిఎఫ్ నాయకులు చిన్నయ్య, వెంకటేశ్వర్లు, నెహ్రు ప్రసాద్, వాలోత్సవ కమిటీ కన్వీనర్ చిన్నయ్య, కోకన్వీనర్ వెంకటయ్య, బీసీ సబ్ ప్లాన్ నాయకులు రాజేందర్, గోపాల్, జెఏసీ చైర్మన్ సదానందం, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు రాము, జిల్లా కన్వీనర్ జగన్, విజయ్, పరశురాం, సిపిఐ నాయకులు పరశురాములు, గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం రాష్ట్ర నాయకులు సర్దార్, యుటిఎఫ్ మహిళా నాయకురాలు శశికళ, దేవి, కే. పద్మ తదితరులు ఉన్నారు.

# కమ్యూనిస్టు రామస్వామి మార్గంలో ముందుకు సాగాలి

### - సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ
### - ప్రముఖ రచయిత్రి శ్రీ ఊహకు అవార్డు ప్రదానం



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** జీవితాంతం కమ్యూనిస్టుగా పేదప్రజల పక్షాన వున్న కందికొండ రామస్వామిని కమ్యూనిస్టు రామస్వామి గా పేరొందిన ఆయన మార్గంలో మనమందరం నడిచి సోషలిస్టు వ్యవస్థ రావడానికి కృషి చేయాలని తెలంగాణ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ని సింగిల్ విండో సమావేశం హాల్ లో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కామ్రేడ్ కందికొండ రామస్వామి స్మారక పురస్కారం ప్రదానకార్యక్రమం సంస్థ కార్యదర్శి పి.వహీద్ ఖాన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ ప్రజాకవి గోరటివెంకన్న, ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ అవార్డుకు ఎంపికైన బల్కావ్ బ్యాక్ ప్యాక్ కథలు పుస్తక పరచయత్రి "శ్రీ ఊహ"కు జాన్ వెస్లీ గోరటివెంకన్న, రాజేష్ రెడ్డి కుటుంబ సభ్యుల చేతులమీదుగా అవార్డు ను ప్రదానం చేశారు. ఆమెను శాలువతో సత్కరించి 10000/-పదివేల నగదు బహుమతి అందచేశారు. ఈ సందర్భంగా సభలో జాన్ వెస్లీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వివరిస్తూ ఆ పోరాటం మహోత్తరమైనదని,అందులో కందికొండ రామస్వామి కొరియర్ గా పనిచేసి బాసటగా నిలిచి కమ్యూనిస్టు పార్టీని సీపీఎంలో ఉంటూ అభివృద్ధికి పార్టీ విస్తరణకోసం కృషిచేశారని అన్నారు. ఆయన జీవించినంతకాలం కమ్యూనిస్టు పార్టీలోనే ఉండటం గొప్ప విషయమని కొనియాడారు.ఆయన స్ఫూర్తిని చైతన్యాన్ని తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈఅవార్డు నెలకొలిపిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్సీ గోరటివెంకన్న మాట్లాడుతూ కందికొండ రామస్వామి ఆదర్శమైన జీవితం అందరికీ స్ఫూర్తి దాయకమని కులమతాలతో సంబంధం లేకుండా తనను ఆదరించాడని ఆయనను మరువలేమని నేడున్న పరిస్థితుల్లో కమ్యునిజమే అజేయమని అన్నారు. రామస్వామి అవార్డు రాష్ట్రంలో చాలా గొప్పదని ప్రతిఏటా సాహిత్యంలో కవులకు కథకులకు ఇవ్వడం ఇటువంటి సభలు నిర్వహించడం చర్చలు చేయటం మార్పునకు పునాదని దీనిని కొనసాగించాలని కోరారు. ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ రామస్వామి స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాలలో నీతిగా ఉండెందుకు నేటి రాజకీయాలలో ముందుకు సాగాలని కోరారు. నాగర్ కర్నూల్ అభివృద్ధికి కృషిచేస్తున్నానని విద్యా వైద్యం, వ్యవసాయ రంగాల పురోగతికి నాగర్ కర్నూల్ కేంద్రంగా ఉండేందుకు కృషిచేస్తున్నానని అందరు సహకరించాలని కోరారు. అవార్డు కు ఎంపికైన బల్కావ్ బ్యాక్ కథల పుస్తకాన్ని కవి ఎదిరెపల్లి కాశన్న సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కందికొండ మోహన్ ,మార్కెట్ చైర్మన్ రమణారావు,మాజీ జెడ్పీటీసీ నారాయణ గౌడ్, జెట్టి ధర్మరాజు, వంకేశ్వరం నిరంజన్, బోనాసి రాములు,సీపీఎం నాయకులు వర్దం పర్వతాలు, ఆర్.శ్రీనివాస్ లు,కందికొండ గీతమ్మ ,అబ్దుల్లా ఖాన్ ,గుడిపల్లి నర్సింహారెడ్డి,ఇంద్రకల్ వెంకటయ్య, వనపట్ల సుబ్బయ్య ముచ్చర్ల దినకర్,ఖాజా, బాల్ రాం,వెంకట్ పవార్, హెచ్.రమేష్ బాబు,యోగానందం ,కాశీదాసు, దేవరపాగ కృష్ణయ్య,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## ఆరెకటిక సంఘం ఆణిముత్యాలు పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ను అభినందించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల పట్టణంలో ఆరెకటిక సంఘం చెందిన విద్యార్థిని విద్యార్థులు పదవతరగతి ఫలితాలుల్లో 550 పైగా ఫలితాలు సాధించారు, ఇంటర్మీడియట్లో 900 పైగా ఫలితాలు సాధించిన విద్యార్థులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల ప్రాంతంలో ఆరెకటిక సంఘం చెందిన విద్యార్థిని విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో 900 పైగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, పదవ తరగతి ఫలితాలలో 550 పైగా మార్కులను ఫలితాలను సాధించినందుకు వారికి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఇలాగే భవిష్యత్తులో కూడా మంచిగా చదువుకొని ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్ణయించుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలి మీ తల్లిదండ్రులకు మీ ఉపాధ్యాయులకు గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజీవ్ రెడ్డి, ఆరెకటిక సంఘం జిల్లా అధ్యక్షుడు అభిలాష్, నాయకులు నరేష్, సూర్య ప్రకాష్, విజయ్, ప్రీతం, తదితరులు పాల్గొన్నారు.

## జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వడ్డె రాములు




**మదనాపురం మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గ ప్రజల ఆశాజ్యోతి రైతు బాంధవుడు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు దేవరకద్రలో ఘనంగా జరిగాయి. మదనాపురం మండలం సీనియర్ నాయకులు వడ్డె రాములు ఎమ్మెల్యేకు శాల్వతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కురుమూర్తి రాయఎత్తి పోతల పథకం చైర్మన్ రాజవర్ధన్ రెడ్డి, గోపి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**మల్దకల్ మేజర్ న్యూస్ :** 2004- 05 విద్యా సంవత్సరానికి గాను జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకే చోట కలుసుకున్నారు. మల్దకల్ జడ్పీ హైస్కూల్ ఆవరణలో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. వారికి విద్య నేర్పిన గురువులను ఆహ్వానించి వారికి ఘనంగా సన్మానం చేశారు. లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం దర్శించుకుని అనంతరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో గురువులు కోదండరామిరెడ్డి రిటైర్డ్ ఎంఏఓ మేరమ్మ వెంకటేశ్వరరావు, రాజేశ్వరి, వనజ, సరోజ,భాస్కర్ పాపన్న తదితరులు ఉన్నారు.

## శ్రీశ్రీశ్రీ చింతరేవుల ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు



ధరూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చింతరెవుల శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని స్వామి వారికి 100 తులాల వెండి బహుకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు ప్రతెక్య పూజలు నిర్వహించి ఈ సంవత్సరం రైతులకు సమృద్ధిగా పంటలు పండాలి అని ఆ స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలి అని కోరుకున్నారు.ఆలయ కమిటీ అర్చకులు ఆ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు మీ కుటుంబపై ఎల్లపుడూ ఉండాలి కోరుకున్నారు శాలువాతో సన్మానించి చిత్రపటం అందజేశారు.

# మేఘ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన

### - బిజెపి యువ నాయకురాలు డీకే స్నిగ్ధ రెడ్డి





**గద్వాల మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణ జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు టి. రామాంజనేయులు ఆధ్వర్యంలో డికె. బంగ్లా లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డికె. స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ ఈ రక్తదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున ముఖ్యంగా యువకులు, పట్టణ నాయకులు ,మండల నాయకులు వచ్చి 52యూనిట్లకు పైగా రక్తదానం చేయడం చాలా ఆనందించదగ్గ విషయమన్నారు. రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు,అక్కల రమా సాయిబాబా, జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహులు ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, బలిగేరా శివా రెడ్డి,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు క్రిష్ణ వేణి ,జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి,జిల్లా కార్యదర్శి స్వప్న, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ నరసింహులు,బిజెపి నాయకులు త్యాగరాజు,కృష్ణం రాజు ,రఘు గౌడు,అనిల్ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి,శ్రీనివాసులు, శ్రీపాద రెడ్డి,నాగప్ప ,పట్టణ నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఏర్పాటు అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న క్రిష్టియన్, మైనారిటీ చైర్మన్, జిల్లా పిసిసి ఇంచార్జి దీపక్ జాన్

- పిసిసి ఇంచార్జీ వెంకటేష్ ముదిరాజ్
- ఏఐసిసి కార్యదర్శి,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్
- జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత





**గద్వాల మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని హరిత హోటల్ లో జిల్లా పిసిసి ఇంచార్జీ లు దీపక్ జాన్, వెంకటేష్ ముదిరాజ్ సమక్షంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీల ఏర్పాటు ముఖ్య నాయకుల అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఎ సంపత్ కుమార్, జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత హాజరైన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ నిబద్ధతతో పనిచేసే ప్రతి ఒకరికి అధిష్టానం అవకాశాలు కల్పిస్తుందని,నూతన కార్యవర్గ ఏర్పాటు చేసేందుకు అవసరమైన సూచనలు, సలహాలు,అభిప్రాయాలు తెలుసుకోవడానికి సమావేశం ముఖ్య ఉద్దేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి,మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప,టిపిసిసి రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్,ఓబిసి సెల్ చైర్మన్ నల్లారెడ్డి, సీనియర్ నాయకులు బల్గేర నారాయణ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సుకన్య భీమ్ రావు,పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్ మరియు అన్ని మండలాల అధ్యక్షులు ,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## త్యాగరాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె అరుణ జన్మదిన సందర్భంగా మాజీ కౌన్సిలర్ త్యాగరాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు,అక్కల రమా సాయిబాబా,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, బలిగేరా శివా రెడ్డి,బిజెపి నాయకులు కృష్ణం రాజు ,రఘు గౌడు,అనిల్ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి,శ్రీనివాసులు, శ్రీపాద రెడ్డి,నాగప్ప ,పట్టణ నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు ఎంపీ అరుణ కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

### - ప్రజా నాయకురాలికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ కార్యకర్తలను కంటికి రెప్పలై కాపాడుకునే మనస్తత్వం



మదనాపురం మేజర్ న్యూస్ :ఉమ్మడి పాలమూరు ముద్దు బిడ్డ ఎంపీ డీకే అరుణకు జిల్లా పార్టీ ఆఫీస్ లో ప్రతిక్షణం పాలమూరు ప్రజల కోసం ఆలోచించే నాయకురాలు పాలమూరు అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తున్న సేవకురాలు అభివృద్ధి అంటే అరుణమ్మ అరుణమ్మ అంటే అభివృద్ధి కార్యకర్తలతో అమ్మ అని పిలుచుకునే ప్రజా నాయకురాలు అరుణమ్మ జననేత ప్రజానేత ప్రజా సేవకురాలు ప్రజలు అభిమానం కలిగిన నాయకురాలు పాలమూరు పార్లమెంటు సభ్యురాలు జన్మదినం సందర్భంగా మదనాపురం మండలం బీజేపీ నాయకులు ఎంపీ అరుణను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మక్తల్ అసెంబ్లీ కో కన్వీనర్ రేజింతల శ్రీనివాస్ యాదవ్, భారతీయ జనతా పార్టీ మదనాపురం మండల మాజీ అధ్యక్షుడు సుందరి కృష్ణ యాదవ్ అమర్నాథ్,కొండ వెంకటేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి సన్మానించిన

### - జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాకు విచ్చేసిన మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత శాలువాతో సన్మానించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.ఆర్.శ్రీధర్, చిన్నపాడు ఆంజనేయులు, డిటిడిసి నర్సింహులు,టిఎన్ఆర్ జగదీష్, చింతరేవుల సురేష్, ఎల్కూర్ తిమ్మప్ప, జంగం శేఖరయ్య,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యం.పీ డీకే అరుణ జన్మదిన వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ జన్మదినం సందర్భంగా పట్టణ కేంద్రంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా చీరలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్ని స్వామి, గవినోళ్ళ ప్రసన్న, గవినోళ్ళ బలరాం రెడ్డి, చీరాల సత్యనారాయణ, దేవరింటి నర్సింహ రెడ్డి, బాయికటి రాజశేఖర్ రెడ్డి, జయనంద్ రెడ్డి, చీరాల రామ్ మాధవ్, నల్లే నర్సప్ప, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,నేరడగం మల్లేష్, తిరుపతి, వెంకటేష్, రాజు, కుర్వ మహాదేవ్,తిమప్ప, గోలపల్లి అశోక్, బాయికటి నర్సింహ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, సురేష్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా శిబిరం విజయవంతం చేయండి మండల విద్యాధికారి



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆదివారం మండల విద్యాధికారి మురళీ మోహనాచార్యకోరారు. రాష్ట్ర విద్యా శాఖ ఆదేశాల మేరకు ఈ వేసవిలో మండలం లోని పోల్కంపల్లి గాజర ఉన్నత పాఠశాలలలో ఈనెల 5 వ నుండి 19 వ తేదీ వరకు 15 రోజులు వేసవి ప్రత్యేక శిక్షణ శిబిరం ఏర్పాటుచేయనున్నట్లు ఆయన తెలిపారు.ఇందులో పిల్లలకు ఆంగ్లంలో సమాచార నైపుణ్యాలు,చిత్రలేఖనం,నీడపట్టునఆడేచదరంగం,క్యారంవంటి క్రీడాంశాలు, యోగ, ప్రాథమిక గణిత భావనలు, చిన్ని సైన్స్ ప్రయోగాలు మొదలగు అంశాలతో పాటు ప్రతి రోజూ ఒక ఆంగ్ల కథ ద్వారా విలువల పెంపుదలకు కూడా ప్రయత్నం జరుగుతుందన్నారు.ఉదయం 8 నుండి 11 గంటల వరకు నిర్వహించ బడుతుంది.6 నుండి10వ తరగతి చదవ వలసిన విద్యార్థులకు కేవలం 100మందికిమాత్రమేఅవకాశం కల్పించ బడింది.ప్రభుత్వ పరంగా తొలిసారిగా కల్పించిన ఈ సదవకాశం తల్లిదండ్రులు వినియోగించు కొని తమ పిల్లలను వేసవి లో ఒక మంచి మార్గం వేపువెళ్ళేలాచూడాలని మండల విద్యాధికారి మురళీ మోహనా చార్య కోరారు.

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో శ్రీభగీరథ మహర్షి జయంతి వేడుకలు ఆదివారం నాడు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మండల సాగర్ సంఘం అధ్యక్షుడు విష్ణు సాగర్ ప్రధాన కార్యదర్శి తిరుపతి సాగర్ కోశాధికారి రామకృష్ణ సాగర్ రేవల్లి మండల సాగర సంగం మాజీ అధ్యక్షుడు మనీ వర్ధన్ సాగర్ మునీంద్రసాగర్ కేశవులు సాగర్ భారతయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు భగత్ సింగ్ విగ్రహావిష్కరణకు సర్వం సిద్ధం









**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో షహీర్ భగత్ సింగ్ విగ్రహావిష్కరణ కు సర్వం సిద్ధం అయిందని విగ్రహావిష్కరణ కమిటీ తెలిపింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాసిన నాయకులు ఎం కృష్ణ మాట్లాడుతూ... దేశంలో దేశభక్తి కొరబడిందని జాతీయ ఉద్యమంలో పోరాడిన విప్లవ వీరులైనటువంటి భగత్ సింగ్ రాజగురు అల్లూరి సీతారామరాజు ఆజాద్ చంద్రశేఖర్ లాంటి విప్లవ వీరులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశభక్తి ఇక రాజకీయాలను అందుకోవాలని సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రైతులు కోరుకుంటున్న అటువంటి మద్దతు ధర మరి ఎమ్మెస్పీ చట్టం వెంటనే ప్రభుత్వాలు చేయాలని నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేసి కార్మిక చట్టాలను పటిష్టంగా అమలుపరచాలని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను సమృద్ధిగా అందజేయాలని డిమాండ్ చేశారు. నేడు జరగబోయే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్, గుమ్మడి నరసయ్య ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, సిపిఐ ఎంఎల్ మాస్టర్ జాతీయ కార్యవర్గ సభ్యులు కేజీ రామచందర్ తదితరులు హాజరవుతారని తెలిపారు మక్తల్ నియోజకవర్గ ప్రజలు విద్యార్థులు యువకులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు అందరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మద్దూరు వెంకటేష్ యాదవ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మద్దూరు వెంకటేష్ యాదవ్ ను నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘము జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణ య్య, బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ ఆదివారం నియామక పత్రం అదజేశారు. ఈ సందర్భగా బీసీ దళపతి ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి బీసీ ఉద్యమాన్ని ఉదృతంచేయాలని, ప్రజల్లో రాజకీయ చైతన్యం కల్పించాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో జనరల్ స్థానాలు సైతం బీసీలు కైవసం చేసుకోవాలని బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినందుకు బిసి దళపతి ఆర్ కృష్ణయ్య కు బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో కమిటీలు వేసి ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు.

# నా జీవితం ప్రజలకే అంకితం



**- జన్మదిన వేడుకల్లో ఎంపి.అరుణ**

**- పేటలో పెద్ద ఎత్తున రక్తదానం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నా జీవితం ప్రజల సేవకే అంకితం అని పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డికె.అరుణ అన్నారు.ఆదివారం నారాయణపేట లో ఎంపి అరుణ జన్మదిన వేడుకలు బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఎంపి అరుణ పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆమె ను గజమాల శాలువాలతో బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, రతాంగ్ పాండు రెడ్డి,ఎస్.విజయ్ కుమార్,లక్ష్మీకాంత్ రెడ్డి,గోవర్ధన్ గౌడ్,పున్నం చంద్ లాహోటి,జిల్లా నాయకులు పగుడాకుల శ్రీనివాసులు,నందు నామాజీ,సిద్ధి వెంకట్ రాములు,మిర్చి వెంకటయ్య, కృష్ణ, సుజాత, పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్,మాజీ కౌన్సిలర్లు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎంపి అరుణ తన జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై అభిమానంతో ప్రజల ప్రాణాలు కాపాడే రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.రక్తదానం చేయడం ప్రాణదానం చేయడమేనని ఎంతో మందికి ఉపయోగకరమైన రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు.కార్యకర్తలు,ప్రజలు తనపై చూపిన అభిమానంతో తన జీవితం ప్రజలకే అంకితం చేస్తానని అన్నారు.

# కోస్గి బస్టాండ్ లో సీసీ కెమెరాల ఏర్పాటు...

**- బస్టాండ్ లో దొంగతనాలు నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు.**

**- కోస్గి ఎస్సై బాలరాజు..**



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి బస్టాండ్ లో దొంగతనాల నివారణకు సీసీ కెమెరాల ఏర్పాటు చేయనున్నట్లు కోస్గి ఎస్ఐ బాలరాజు తెలిపారు.ఆదివారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు బస్టాండ్ లో సీసీ కెమెరాల ఏర్పాటు చేశారు.ప్రయాణికులతో ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి అరికట్టడానికి బస్టాండ్ లో నూతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు, ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బస్టాండ్ లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని మరియు తమ విలువైన బంగారు వస్తువులను బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని మరియు అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు.

## సైక్లింగ్ ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం





**మక్తల్ మేజర్ న్యూస్ :** సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ప్రధాన కార్యదర్శి మహేందర్ పాల్ సింగ్, తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి,బి.విజయ కాంతారావు ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలో సండే ఆన్ సైక్లింగ్ ప్రోగ్రాం జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి. గోపాలం ఆధ్వర్యంలో సైకలింగ్ ప్రయోజనాలను గురించి, ప్రజల్లో అవగాహన కల్పించుటకు 30 మంది బాలబాలికలు క్రీడా దుస్తులు, హెల్మెట్ ధరించి మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి పురవీధుల గుండా ఘనంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో పాల్గొన్న సైకిలింగ్ రైడర్స్ కు మెడల్స్ అందజేసి, అభినందించి, బి. గోపాలం మాట్లాడుతూ సైకిల్ వాడడం వలన కాళ్లు, పిక్కలు ,తొడలు, ఎముకలు , కండరాలు బలంగా మారుతాయని ,బరువు ,ఒత్తిడి తగ్గుతాయని ,జ్ఞాపకశక్తి పెరుగుతుందని, రక్తప్రసరణము బాగా జరుగునని, గుండెపోటు, మధుమేహం, కీళ్ల నొప్పులు తగ్గుతాయని, మానసిక ప్రశాంతత, మానసిక ఉల్లాసము, సంపూర్ణ ఆరోగ్యము కలుగుతాయని, కాలుష్యాన్ని నివారించవచ్చు నని,తక్కువ ఖర్చుతో ప్రయాణము చేయవచ్చునని జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు,ఈ కార్యక్రమంలో పీఈటీలు ఎన్. రాఘవేందర్, ఎస్. రమేష్ కుమార్ ,హిందీ పండిట్ లక్ష్మణ్, డి. అఖిల, లావణ్య, పల్లవి, రాకేష్, శ్రీకాంత్, 30 మంది సైకిల్ రైడర్స్ పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పట్టివేత: ధన్వాడ ఎస్సై రాజశేఖర్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తుంటే గోటూరు గ్రామ శివారులో టాస్క్ ఫోర్స్, ధన్వాడ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి మూడు ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి కాంతి వెంకటయ్య డ్రైవర్,ఓనర్., డోకూరు రాఘవేందర్, డ్రైవర్, ఎం. మహేందర్ ఓనర్, బాలరాజ్, డ్రైవర్. ఎండీ. మౌలానా, ఓనర్, గోటూర్ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఎవరైనా ఇసుక తరలిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలంలోని కంసాన్ పల్లి గ్రామంలో సాగర సంఘం ఆధ్వర్యంలో సగరుల ఆరాధ్య దైవం భగీరథ మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు స్థానిక జెండా కట్ట వద్ద ఏర్పాటుచేసిన భగీరథుడి చిత్రపటానికి సంఘం అధ్యక్షులు కురువగీర్ల నర్సింలు కొబ్బరికాయ కొట్టి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు కార్యక్రమంలో సగర సంగం నాయకులు కే నర్సింలు హనుమంతు పి నారాయణ శివరాజ్ లక్ష్మయ్య బి వెంకటయ్య కె రమేష్ కుమార్ రాజు సాగర్ చంద్రశేఖర్ విజయ సాగర్ యాదయ్య రామచంద్రయ్య అనిల్ ఆనంద్ రాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోటర్ స్టార్టర్ డబ్బాను ధ్వంసం చేసిన దుండగులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎల్సన్ పల్లి గ్రామానికి చెందిన బొడ్డు నర్సిములు అనే రైతు తన సొంత పొలం దగ్గర ఉన్న బోరుకు సంబంధించిన స్టార్టర్ డబ్బాను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని అవేదన వ్యక్తం చేశాడు.ఆదివారం మధ్యాహ్నం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో తన పొలం దగ్గర ఎవరు లేని సమయంలో స్టార్టర్ డబ్బా మరియు ఫీజులు,ఆటోమేటికులను ముక్కలు ముక్కలుగా పగులగొట్టారన్నాడు. అయితే ట్రాన్స్ఫార్మర్ నుండి వచ్చిన వైర్లు మాత్రం అలాగే వదిలి వేయడంతో ఎవరైనా ఆ వైర్లకు తగిలితే ప్రాణ నష్టం జరిగేదని వారు తెలిపారు.దయచేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగ పర్చుకోవాలి



**లింగాల, మేజర్ న్యూస్:** విద్యార్థుల చక్కటి జీవితానికి పునాది వేసవి సెలవుల సాధన అని చదువుతో ఆటలు, సాంస్కృతిక రంగాలలో రాణించేందుకు విద్యార్థులు ఈ వేసవి సెలవులను సద్వినియోగపర్చుకోవాలని మండల విద్యాశాఖ అధికారి సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం నేటి నుంచి 19వ తేదీ వరకు 15 రోజుల పాటు ఉదయం 8 నుంచి 11 గంటల వరకు లింగాల హైస్కూల్లో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ వేసవి శిబిరంలో కమ్యూనికేషన్ స్కిల్స్, డాన్స్,ఇండోర్ గేమ్స్ ,బేసిక్ మ్యాథ్స్ స్కిల్స్,ఆర్ట్స్, క్రాఫ్ట్ తదితర అంశాల్లో ట్యూటర్లు మెలకువలను నేర్పిస్తారని వెల్లడించారు. 6 నుండి 9వ తరగతి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అంగరంగ వైభవంగా ఎంపీ డీకే అరుణ పుట్టిన రోజు వేడుకలు






**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** నారాయణపేట లోని శిశుమందిర్ పాఠశాలలో ఆదివారం వైభవంగా ఎంపీ డీకే అరుణ బర్త్ డే వేడుకలు నిర్వహించారు.బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అభిమానులు, కార్యకర్తలు నడుమ కేక్ కట్ చేశారు.గజమాలతో సన్మానించి అభిమానాన్ని చాటుకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు.బ్లడ్ డొనేషన్ క్యాంపు ఎంపీ అరుణ బర్త్ డే సందర్భంగా బీజేపీ, బి జే వై ఎం ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో రక్త దాన శిభిరం నిర్వహించారు.బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు రక్తదానం చేశారు.రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికీ సర్టిఫికెట్స్ ను ఎంపీ అరుణ అందజేశారు.ఎంపీ అరుణ మాట్లాడుతూ,ఎంపీగా గెలిచిన తర్వాత పార్టీ నాయకులతో కలిసి పుట్టిన రోజు వేడుకలు జరుపు కోవడం సంతోషంగా ఉందన్నారు.పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాంపు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషదాయకం అన్నారు.వేసవిలో బ్లడ్ దొరకక చాలా మంది ఇబ్బంది పడుతుంటారు అన్నారు.అలాంటి వారికీ సహాయం చేసేలా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరం అన్నారు.తనకు పుట్టిన రోజు విషెష్ చెప్పిన ప్రతి ఒక్కరికి అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# దేవరకద్ర,నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయంగా పనిచేస్తా

- శ్రీ కురుమూర్తి స్వామి దర్శించుకున్న జిఎంఆర్ దంపతులు
- ఘనంగా జిఎంఆర్ జన్మదిన వేడుకలు
- దేవరకద్రలో మెగా వైద్య శిబిరం









**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు.ఆదివారం ఎమ్మెల్యే జిఎంఆర్ జన్మదిన సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఉదయం దమగ్న పూర్ లోని తన స్వగృహంలో తన మాతృమూర్తి పాదాలను నమస్కరించి ఆశీర్వచనాలు అందుకున్నారు.అక్కడి నుంచి నేరుగా తమ ఇంటి దేవుడైన శ్రీ కురుమూర్తి స్వామిని ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అక్కడ వేద పండితులు శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలు అందించారు. కొండ దిగువన పార్టీ శ్రేణులు ఏర్పాటుచేసిన కేకును కట్ కట్ చేశారు.జిఎంఆర్ దంపతులకు పార్టీ నాయకులు పూలమాలలు శాలువా లతో సత్కరించారు. అనంతరం అంతకుముందు చిన్నచింతకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ శేఖర్ గృహప్రవేశ వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభించారు చేశారు ఎంబీ సీయోను సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శాలువాతో సత్కరించారు అదేవిధంగా ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కు శాలువాతో సన్మానం చేశారు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో పార్టీ శ్రేణులు ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.అక్కడ ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరంలో పాల్గొన్నారు.398 మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు.రికార్డ్ స్థాయిలో రక్తదానం చేసిన పార్టీ శ్రేణులను, అభిమానులకు ప్రశంస పత్రాలను ఎమ్మెల్యే అందజేసి అభినందించారు.ఈ వైద్య శిబిరంలో 1174 మంది వైద్య పరీక్షలు చేసుకున్నారు.వీరికి ఉచితంగా మందులు అందజేశారు.అనంతరం జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన వేదికపై పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి కార్యకర్తకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తానని అని తెలిపారు.నా జన్మదిన వేడుకకు కుటుంబ సభ్యులైన కార్యకర్తలందరూ పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలపడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతి రైతన్నకు ప్రత్యేక ఐడి



**కృష్ణ మేజర్ న్యూస్ :** రైతుల సమగ్ర సమాచారం డిజిటలైజ్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధార్ కార్డుల తరహాలో రైతులకు ప్రత్యేక ఐడీ కార్డులు ఇవ్వనున్నట్లు మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో రైతన్నలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. భూమి కలిగిన ప్రతి రైతు, రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యజమాని వివరాలను రైతు ఆధార్ సంఖ్యను అనుసంధానం చేసి ఈ ఫార్మర్ ఐడి ని కేటాయిస్తారని తెలిపారు. ఈ ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యజమాని హక్కును కల్పించదన్ని రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకుంటారన్నారు. దేశంలోని ప్రతి పౌరునికి ఆధార్ తో గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి అన్నదాతకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పేరుతో 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య(యూనికోడ్) ను కేటాయించి ఐడీ కార్డులు జారీ చేయనున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు రైతు భరోసా, రుణమాఫీ కి ఈ ఐడి కార్డులు వర్తించదని, కేవలం కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుందన్ని పేర్కొన్నారు. పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పక చేయించుకోవాలన్నారు. కావున మండలంలోని రైతున్నలు రైతు విశిష్ట సంఖ్యను పొందుటకు భూ యజమాని పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ కు లింక్ చేయబడిన మొబైల్ నెంబర్ (మొబైల్ ఫోను ) తీసుకొని ఆయా గ్రామాల్లోని వ్యవసాయ విస్తరణ అధికారి(ఏ ఈ ఓ) లను సంప్రదించి ఫార్మర్ ఐడిని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

## సంజీవరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు సంజీవ రెడ్డి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి సంజీవ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ,సంజీవరెడ్డికి ధైర్యంగా,ఆత్మస్థైర్యంతో ఉండాలని,బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు.లక్ష్మారెడ్డి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాడెమోని నరసింహులు,మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి,నాగిరెడ్డి,మాజీ ఎంపీపీ కర్రోల్ల శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్,మాజీ వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి,గండు చెన్నయ్య,తహేర్,మెండే శ్రీను,నవనీత్ రావు తదితరులు ఉన్నారు.

# మల్కాజిగిరి పీహెచ్సీలో రూట్ కెనాల్ చికిత్స

## ◆ ప్రభుత్వ రంగంలో ప్రాథమిక స్థాయిలో తొలి విజయవంతమైన చికిత్స
## ◆ డిఎం హెచ్వో డా.సీ.ఉమా గౌరీ


రూట్ కెనాల్ చికిత్స అందిస్తున్న వైద్యులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే, 4):** మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పిఎచ్సీ) నూతనంగా ఏర్పాటు చేసిన ఆధునిక దంత విభాగంలో ఆదివారం ఓ మైలురాయి లిఖించబడింది. డెంటల్ సర్జన్ డా. పి. వినోద్ పై భాగంలోని మొదటి మోలార్ దంతానికి విజయవంతంగా రూట్ కెనాల్ చికిత్స నిర్వహించారు. ఇది ప్రభుత్వ రంగంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగిన మొదటి రూట్ కెనాల్ చికిత్సగా గుర్తింపు పొందింది.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. సి. ఉమా గౌరీ మాట్లాడుతూ, "ప్రాథమిక స్థాయిలోనే ఇటువంటి ఆధునిక దంత చికిత్సలు అందుబాటులోకి రావడం గర్వకారణం. మల్కాజిగిరి పిఎచ్సీలో ప్రజలకు ఈ సేవలు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నాం" అని తెలిపారు. ప్రస్తుతం మల్కాజిగిరి పిఎచ్సీలో నోటి పరీక్షలు, నివారణ సేవలుగా పిట్ అండ్ ఫిషర్ సీలెంట్స్, ఫ్లోరైడ్ అప్లికేషన్, పూత తొలగింపు, ఫిల్లింగ్స్, తాత్కాలిక పూరణలు, రూట్ కెనాల్ చికిత్స, క్రౌన్‌ల అమరిక, డెంచర్ల అమరిక, పిల్లల దంత సంరక్షణ సేవలు అందుతున్నాయి. అంతేకాక, జింజివైటిస్, పీరియోడోంటైటిస్‌కు చికిత్సలు, అత్యవసర దంత చికిత్సలు, గాయాలపై శస్త్రచికిత్సలు వంటి సేవలూ లభ్యమవుతున్నాయి.



**కార్పొరేట్ స్థాయిలో అందే సేవలను ప్రభుత్వ పిఎచ్సీలోనే ఉచితంగా పొందే అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని డా. ఉమా గౌరీ సూచించారు.**

# స్నేహమంటే ఇదేరా!

◆ **వైభవంగా 2009-2010 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**



**కీసర,మేజర్ న్యూస్,(మే 04):** ఏరా ఎలా ఉన్నావ్...మొత్తం కనిపిస్తలేవ్ గా...ఎం చేస్తామ్ రా మేరు కలుస్తనేలేరు...ఎంత మంది పిల్లలురో అంటూ ఆత్మీయంగా, అభిమాన పలకరింపులతో చిర్యాల్ ప్రభుత్వ పాఠశాల 2009-2010 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరిగింది. ఆదివారం చీర్యాల గ్రామం జెడ్పిహేచ్ఎస్ ఉన్నత పాఠశాల్లో 2009 - 2010 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం 15 సంవత్సరాల వసంతోత్సవం జరిగింది. కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా నాటి ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు రాంరెడ్డి, శ్రీనివాస్, విజయకుమార్, రవీందర్ , ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నగా విద్యార్థుల నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటు ఆనందలతో సందడి చేస్తూ సాయంత్రం వరకు గడిపారు. ఏదైనా స్నేహం ఉంటే జీవితం సాఫీగా ఉంటుంది రా మామ అని ఆలింగనం చేసుకున్నారు.

# హాల్‌టికెట్‌లో మూర్తి కళాశాల, గూగుల్‌లో గురుకులం

## ◆ మేడ్చల్ అంకిరెడ్డిపల్లిలో నీట్ పరీక్షకు వెళ్లిన విద్యార్థులకు గందరగోళం




**కీసర, మేజర్ న్యూస్, (మే 4)** జాతీయస్థాయిలో జరిగే నీట్ పరీక్షలో ఈసారి మేడ్చల్ జిల్లా విద్యార్థులు కేంద్రాల గందరగోళంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆదివారం కీసర మండలం, అంకిరెడ్డి పల్లి గ్రామంలోని జ్యోతి రావు పులే బాలికల గురుకుల పాఠశాలను పరీక్ష కేంద్రంగా నిర్దేశించారు. అయితే, హాల్ టికెట్లపై పాత పేరు 'మూర్తి ఇంజినీరింగ్ కళాశాల'గా ముద్రించడంతో విద్యార్థులు తికమకపడ్డారు. ఈ పాఠశాల గతంలో మూర్తి ఇంజినీరింగ్ కళాశాలగా ఉండేది. ప్రస్తుతం అదే భవనాన్ని గత ప్రభుత్వం అద్దెకు తీసుకుని జ్యోతి రావు పూలే బాలికల గురుకులంగా ఉపయోగిస్తున్నారు. గూగుల్ మ్యాప్స్‌లో 'గురుకుల పాఠశాల'గా మాత్రమే కనిపించడంతో అసలైన కేంద్రం గుర్తించడంలో అభ్యర్థులు తలపట్టుకున్నారు. హాల్ టికెట్‌పై స్పష్టమైన రూట్ మ్యాప్ లేకపోవడంతో అనేక మంది విద్యార్థులు సరైన దారిలో పరీక్ష కేంద్రానికి చేరేలోపే సమయం వృథా అయింది. కొంతమంది ఆలస్యంగా రావడంతో ఆందోళనకు లోనయ్యారు. పరీక్ష కేంద్రానికి చేరిన తల్లిదండ్రులు నిర్వాహకులను నిలదీశారు. కానీ వారిలో ఓ అధికారి వేణు ఏమాత్రం సమాధానం ఇవ్వకుండా అక్కడినుంచి వెళిపోయినట్టు ఆరోపించారు.

**ప్రభుత్వం స్పందించాలన్న డిమాండ్:**

ఇలాంటి అవ్యవస్థలు విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయంటూ పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఇటువంటి సమస్యలు జరగకుండా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలంటూ కోరుతున్నారు.

# నేడే తాండూరు లో చెక్ ల పంపిణీ...

## ◆ హాజరు కానున్న ఎమ్మెల్యే బుయ్యని




**తాండూరు, మేజర్ న్యూస్(మే04):** తాండూరు పట్టణ సమీపంలోని హైదరాబాద్ రోడ్ మార్గంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేడు సోమవారం నాడు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,పథకాలకు సంబందించిన చెక్ లను లబ్ధిదారులకు ఇవ్వనున్నారు. తాండూరు టౌన్ తో పాటు తాండూరు మండలంకు సంబందించిన 145మందికి ఈ చెక్ లు పంపిణీ చేయనున్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదిగా ఈ చెక్కుల పంపిణీ జరుగుతుందని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు పేర్కొన్నారు. చెక్ ల పంపిణీ తర్వాత ఎమ్మెల్యే వివిధ కార్యక్రమాలల్లో పాల్గొననున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమాలకు పార్టీ శ్రేణులు,తదితరులు హాజరు కావాలి అని వారు పేర్కొన్నారు.

# పెండ్లికి పుస్తె మెట్టెలు అందించిన డాక్టర్ సంపత్ కుమార్.....

**తాండూరు,మేజర్ న్యూస్ (మే 04) :**

## ◆ సేవ భావాన్ని మరోసారి చాటుకున్న డాక్టర్ సంపత్
## ◆ డాక్టర్ కు ప్రశంసల వెల్లువ

తాండూరు పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఐన డాక్టర్ సంపత్ కుమార్ సేవ భావాన్ని మరో సరి చాటుకున్నారు. సేవ కార్యక్రమాలు,ఆర్థిక సహాయం చేయడంలో ముందుండే డాక్టర్ సంపత్ కుమార్ ఒక్క పెండ్లి శుభ కార్యక్రమానికి సంబంధించి వారు అడిగిన వెంటనే సహాయం చేశారు. తాండూరు మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన వడ్డే అంజిలప్ప మనుమరాలు అఖిల వివాహానికి సహాయం చేయాలని కోరగా వెంటనే ఆదివారం నాడు వారి కుటుంబ సభ్యులకు పుస్తె మెట్టెలు అందజేశారు. డాక్టర్ సంపత్ కుమార్ శుభ కార్యక్రమాలకు ఇలాంటి సేవ కార్యక్రమాలు తరచుగా చేస్తున్నారు. ఎవరు అడిగిన కాదనకుండా ముందుకు వచ్చి అండగా నిలుస్తున్నారు. దింతో పలువురు డాక్టర్ సంపత్ కుమార్ ను అభినందిస్తున్నారు.



# ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా....



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే 04):** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశము హాలు లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నేటి నుండి జరిగే రెవెన్యూ సదస్సు కార్యక్రమాలు ఉండడంతో నేడు జరగాల్సిన ప్రజావాణిని వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని, కలెక్టరెట్ కార్యాలయానికి ప్రజలు ఎవ్వరు కూడా రాకూడదని ఆయన కోరారు.

## పిపిఆర్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** తిర్మలాపూర్ గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్టకు కరపత్రాలను,జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి.వివిధ పార్టీల నాయకులు,తదితరులు ఆవిష్కరించారు.

## రోడ్డు పై పారుతున్న డ్రైనేజీ నీరు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** శాంతినగర్ కాలనీ మర్లు వీధి నంబర్ 3 ప్రధాన రహదారిపై గత 3 రోజులుగా డ్రైనేజీ నీరు రోడ్డు పై పారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు మధ్యలో నీరు నిలిచిపోవడంతో దుర్గంధం వ్యాపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.రోడ్డు పై 200 మీటర్ల మేర యోగి టిఫిన్ సెంటర్ వరకు మురికి నీరు పారుతుంది.వాహనదారులకు,పాదచారులు రోడ్డుపై నడిచేటప్పుడు డ్రైనేజీ నీటి వాసనకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.ఈ రోడ్ మర్లు నుండి పాలకొండ మరియు ఎంవీఎస్ కళాశాలకు వెళ్ళేదారిలో నిత్యం వాహనాల రద్దీ ఉంటుందని కాలనీవాసులు అన్నారు.మునిసిపల్ సిబ్బంది త్వరగా డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్తను తొలగించి సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు.

## పాలమూరు యూనివర్సిటీకి డీకే అరుణ ఆధునిక వసతులతో కూడిన అంబులెన్స్ వితరణ



**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** ఆదివారం మహబూబ్నగర్ ఎంపీ డి కె అరుణ జన్మదినాన్ని పురస్కరించుకొని పాలమూరు యూనివర్సిటీకి ఆధునిక వసతులతో కూడిన అంబులెన్స్ ను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ,విద్యార్థులకు ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చిన ఆధునిక వసతులతో కూడిన అంబులెన్స్ ను పీ యూ కు వితరణ చేశామని, ప్రాథమిక చికిత్స కు అవసరమగు మందులు అందుబాటులో ఉంచామని అన్నారు.కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య జీఎన్ శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు ,బోధన, బోదనేతర సిబ్బంది మనోహర్, సూర్య,శంకర్, నరసింహ విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మైసమ్మ ఆలయం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ శివారులో గల,మహబూబ్ నగర్ జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన ప్రముఖ పర్వతాపూర్ మైసమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది.వేసవి సెలవులు సైతం ఉండటంతో భక్తులు అధిక సంఖ్యలో మైసమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చారు.ఆలయ ఈఓ నరసింహులు ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది భక్తులకు ఇబ్బందులు కలగకుండా చక్కటి సదుపాయాలను కల్పించారు.

## జంగమయ్యపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి సహాయ సహకారాలతో మండల పరిధిలోని జంగమయ్యపల్లి గ్రామంలోని హనుమాన్ గుడి నుండి మండల కేంద్రాన్ని కలిపే మెయిన్ రోడ్డు వరకు,సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ నాయకులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు.

## బీసీ సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సగర భగీరథ మహర్షి జయంతి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** సగర భగీరథ మహర్షి మహా జ్ఞాని, పరోపకారానికి పెట్టింది పేరు, దీక్షకు, సహనానికి ప్రతి రూపమని బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఏం శ్రీనివాస్ సాగర్ అన్నారు.ఆదివారం బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో సగర భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బీసీ కుల సంఘ పెద్దలు నాయకుల సమక్షంలో పూలమాలలు వేసి ఘనంగా జయంతి నివాళులు అర్పించారు.ఎంత కష్టానైనా లెక్కచేయకుండా అనుకున్నది సాధించేంతవరకు అలుపెరుగని పోరాటం చేసి దివి నుండి గంగను భూమికి తీసుకొచ్చాడని శ్రీనివాస్ సాగర్ కొనియాడారు.సగర భగీరథుడు ఎంతో సహనంతో కష్టించి పనిచేసేవాడని, ఎవరైనా కటోర శ్రమ చేస్తే దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశారని చెప్పుకుంటామని ఆయన అన్నాడు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, బీసీ జర్నలిస్టు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, వీరభద్ర కాలేజీ కరస్పాండెంట్ సత్యనారాయణ, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, బీసీ సమాజ్ భూత్పూర్ మండల కన్వీనర్ డి. ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## గెస్టు లెక్చరర్లను విధుల్లోకి తీసుకోవాలి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని 536 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న 1654 మంది గెస్ట్ లెక్చరర్లను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఆదివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కి గెస్టు లెక్చరర్స్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అయిల్ సదానందం గౌడు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్య బలోపేతం కోసం అతిధి ఆధ్యాపకులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడంలో , రిజల్ట్స్ తెప్పించడంలో, జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకులు తెప్పించడంలో గెస్ట్ లెక్చరర్స్ కీలక పాత్ర పోషించారన్నారు, ఇంటర్ బోర్డు కమీషనర్, ముఖ్యమంత్రితో మాట్లాడి న్యాయం జరిగేలా ఖచ్చితంగా చూస్తానని హామీ ఇచ్చారు.

## నా జీవితం ప్రజాసేవకే అంకితం

### - ఘనంగా జిఎంఆర్ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** నా జీవితం ప్రజాసేవకే అంకితం ప్రజల మధ్యనే నిలబడతా అనిదేవరకద్ర శాసనసభ్యుడు జి.మధుసూదన్ రెడ్డి.అన్నారు. పుట్టినరోజు వేడుకలు ఆదివారం అశేష అభిమానుల మధ్య కొనసాగాయి. అభిమాన నేత జన్మదిన వేడుకలు పాల్గొనిందుకు నియోజకవర్గంలోని ప్రతి పల్లె నుంచి కాకుండా హైదరాబాద్ బెంగళూరు నుండి కార్యకర్తలు అభిమానులు తరలివచ్చారు . అందరి ఆనంద కేరింతల మధ్య పుట్టినరోజు వేడుకలు సందర్భంగా కేకును కట్ చేసి గుండెల నిండా అభిమానాన్ని చాటుకున్నారు. ఆదివారం దేవరకద్ర నియోజకవర్గంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బ్యాక్ సైడ్ గ్రౌండ్ ఆవరణలో జరిగిన రక్తదాన శిబిరం విజయవంతం అయింది. మొదట కురుమూర్తి స్వామి దేవాలయం దగ్గర ప్రత్యేక పూజలు అర్చకులు నిర్వహించి మేళతాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి తన అభిమాని అన్నారు. జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన మేఘా రక్తదాన శిబిరం విజయవంతం అయింది. ఈ క్యాంపులో 398 మంది కార్యకర్తలు రక్తదాన శిబిరం స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. మెగా మెడికల్ క్యాంపు విశేష ఆదరణ లభించింది. ఈ క్యాంపులో 11 74 మంది పాల్గొన్నారు. ఆర్థోపెడిక్ బిపి దంత పరీక్షలు షుగరు కార్డియాలజీ తదితర పరీక్షలను టెస్టులను చేయించుకున్నారు. వైద్య శిబిరము ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. వారు మాట్లాడుతూ నా జీవితం ప్రజాసేవకే అంకితం చేస్తున్నానని ప్రజలకు సమస్యలు ఏమైనా ఉన్నా వెంటనే పరిష్కరిస్తామని. నాపై ఉన్న అభిమానాన్ని చాడోదో వచ్చిన నీకు ఎల్లవేళలా అండగా నిలబడతానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి.కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి .దేవరకద్ర మాజీ జెడ్పిటిసి సభ్యుడు లక్ష్మి కాంత్ రెడ్డి .టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి .గోపనపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి. కోన రాజశేఖర్. కొండ శ్రీనివాస్ రెడ్డి అంజన్ కుమార్ వివిధ మండలాల నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ లో భారత్ పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన ఎంపీ డీకే అరుణ



మరికల్ మేజర్ న్యూస్: మరికల్ మండల కేంద్రంలో ఆత్మకూరు రోడ్డుకు నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంక్ ను ఆదివారం మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మరికల్ పట్టణం రోజురోజుకు విస్తరిస్తున్నడంతోపాటు ప్రజలకు ఇంధన వనరులను పొదుపుగా వాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలుపుతూ అందుబాటులోకి పెట్రోల్ బంక్ ఉపయోగపడుతుందని అన్నారు. మరికల్ మండల భాజపా నాయకుల ఆధ్వర్యంలో ఎంపీ డీకే అరుణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
జడ్చర్ల రూరల్, హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757